# అభివృద్ధికి పాటుపడేవారికే అండగా నిలవాలి



బేగంపేటలో పాదయాత్రచేస్తూ ఓటర్లతో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**• మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్**

బేగంపేట్ అక్టోబర్ 31: అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశానికే తెలంగాణ రోల్ మోడల్‌గా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కుతుందని బీఆర్‌ఎస్ పార్టీ సనత్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. మంగళవారం బేగంపేట్ డివిజలోని పాటిగడ్డ, ఎన్‌బీటి నగర్, వడ్డెరబస్తీ, గౌతమ్‌నగర్, ఓల్డ్ పాటిగడ్డ, నూర్‌బాగ్ ప్రాంతాల్లో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ముందుగా ఎన్‌బీటినగర్‌లో అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రచార రథాన్ని ప్రారంభించి పావురాలను ఎగురవేశారు. ప్రచారం అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. దారి పోడవున ఇండ్ల పై నుంచి తమ అభిమాన నాయకుడికి పూల వర్షం కురిపించారు. సనత్‌నగర్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చేసి ప్రజల కష్టాలను తీర్చిన శ్రీనన్న ఈ సారి కూడా మా ఓటు మీకే అంటూ బస్తీ వాసులు ప్రకటించారు. భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తలసా శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ... పేద మధ్య తరగతి ప్రజల కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకొచ్చిందని అన్నారు. సనత్‌నగర్ నియోజకవర్గంలో గడిచిన తొమ్మిదన్నర ఏండ్లలో ఎవరు ఊహించని స్థాయిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. పేద ప్రజలు నివసించే పాటిగడ్డ ప్రాంతంలో స్థానికుల సౌకర్యార్థం రూ.6 కోట్లతో మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మించామని అన్నారు. అదే విధంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలకు కూడా అభివృద్ధి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తూ వచ్చానని అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు. అభివృద్ధి కోసం పాటు పడుతున్న వారికి అండగా నిలవాలని సూచించారు. ఎన్నికల సమయంలో వచ్చి మాయమాటలు చేప్పే వారిని నమ్మి మోసపోవద్దని సూచించారు.

**పని చేసే వారిని ఆదరించండి...**

నిత్యం ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్న వారిని ఆదరించాలని సికింద్రాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ తలసాని సాయికిరణ్‌యాదవ్ కోరారు. మంగళవారం బేగంపేట్ డివిజన్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు మద్ధతుగా ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించి బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు.



పాటిగడ్డలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మంత్రి తలసానికి మంగళ హారతి పడుతున్న స్థానిక మహిళ





బేగంపేటలో పాదయాత్ర చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ ఓటర్లతో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

## సర్దార్ పటేల్‌కు ఘన నివాళి..




ఎస్‌పీ కాలేజిలో సర్దార్ పటేల్ విగ్రహానికి నివాళులర్పించిన పాలకమండలి సభ్యులు, ప్రిన్సిపాల్

బన్సీలాల్‌పేట్, అక్టోబర్ 31 : పద్మారావునగర్‌లోని సర్దార్ పటేల్ కళాశాలలో 'జాతీయ సమైఖ్యతా దినం' పురస్కరించుకుని మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కళాశాల పాలక మండలి అధ్యక్షుడు ఎస్.రాజేందర్‌రెడ్డి, కార్యదర్శి బి.సురేందర్‌రెడ్డి, కోశాధికారి సూరజ్‌సింగ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. హేమలత, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. అమర్నాథ్ శర్మ, రాహుల్, అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో 'జాతీయ సమైఖ్యతా దినం' ర్యాలీ నిర్వహించారు.

## 'రాష్ట్రీయ ఏక్తా దివస్' ప్రతిజ్ఞ..



సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే రాష్ట్రీయ ఏక్‌తా దివస్‌ను సనత్‌నగర్‌లోని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రధాన కార్యాలయంలో ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీర స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దార్శనికతను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా దేశ సార్వభౌమత్వాన్ని పరిరక్షించే క్రమంలో బాధ్యతగా మెలుగుతామంటూ ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు.

– అమీర్‌పేట్, అక్టోబర్ 31



బన్సీలాల్‌పేట్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ డివిజన్ కార్యదర్శి రాజేందర్, శ్రీనివాస్, సాయికృష్ణ

# మంత్రి తలసానికి మద్దతుగా ఇంటింటి ప్రచారం



పద్మారావునగర్‌లోని అపార్ట్‌మెంట్‌లలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు తలసాని మహేశ్ యాదవ్, పవన్‌కుమార్ గౌడ్, ఏసూరి మహేశ్, వెంకటేశన్ రాజు, మహేందర్, పుశ్వంత్‌రెడ్డి తదితరులు

అమీర్‌పేట్ / బన్సీలాల్‌పేట్, అక్టోబర్ 31 : అమీర్‌పేట్ డివిజన్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు మద్దతుగా చేపడుతున్న ఇంటంటి ప్రచారానికి ఓటర్ల నుంచి అనూహ్య స్పందన వస్తోందని డివిజన్ పార్టీ అధ్యక్షడు ఎం.హుమంతరావు అన్నారు. డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీలు, అపార్ట్‌మెంట్లలో ఓటర్లు బీఆర్‌ఎస్ అభ్యర్థికి తమ ఏకపక్ష మద్దతు పలుకుతున్నారన్నారు. భారీ మెజార్టీతో తలసాని హ్యాట్రిక్ విజయం ఖాయమన్నారు.

అదేవిధంగా పద్మారావునగర్‌లోని అపార్ట్‌మెంట్‌లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు తలసాని మహేశ్ యాదవ్, పవన్ కుమార్ గౌడ్, ఏసూరి మహేశ్, వెంకటేశన్ రాజు, మహేందర్, పుశ్వంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అమీర్‌పేట్ డివిజన్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు మద్దతుగా ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న డివిజన్ పార్టీ అధ్యక్షడు ఎం. హుమంతరావు తదితరులు